


# సినిమా-బజార్

www.cinemaabazar.com

Telugu Cinema Daily e Paper




ఎడిటర్: చిక్కవరపు రాంబాబు | Cell: 8019014080 | rambabumediahouse@gmail.com | బుధవారం 04- డిసెంబర్- 2024








RAMBABU MEDIA HOUSE

Complete Cinema Package

WITH BEST PRICE

- POSTER DESIGNINGS
- POSTERS PRINTING
- PHOTO CARDS PRINTING
- HOARDING (AP)
- BUS ADDS
- BUS SHELTERS
- AUTO ADS
- THEATER STANDEE
- LOLLI POPS
- FLEX PRINTING
- METRO PILLER PUBLICITY
- BIG SCREENS
- DIGITAL PROMOTION
- PRINT MEDIA PROMOTION
- MOVIE ( PRO )
- FILM DISTRIBUTION
- OTT & ATT BUSINESS
- OVERSEAS BUSINESS
- OTHER LANGUAGE BUSINESS
  TELUGU TO HINDI, TAMIL, KANNADA, MALAYALAM



rambabumediahouse@gmail.com

Ph: 8019014080

Office: # 8-3-1113/2B,Kesavanagar, Srinagar Colony, Hyderabad -73

DIGITAL SCREENING ASSISTANCE

- CG - VFX
- MOTION TEASER
- DI - COLOUR GREDING
- MATT PAINTINGS
- 2D - 3D WORKS
- WIRE REMOVAL
- GREEN MATT STUDIO
- EDITING
- LYRICAL SONGS
- SHORT FILMS
- PHOTO SHOOT
- TRAILERS
- TITLES & BANNER ANIMATION
- DUBBING
  TELUGU, TAMIL, HAINDI, MALAYALAM, KANNADA
- SOUND EFFECTS
- 5.1 MIXING
- BACKGROUND MUSIC
- SONGS
- MOVIE SUBTITLES
  TELUGU, HINDI, TAMIL, KANNADA, MALAYALAM



www.cinemaabazar.com

# సినిమా-బజార్

Telugu Cinema Daily e Paper



ఎడిటర్: చిక్కవరపు రాంబాబు | Cell: 8019014080 | rambabumediahouse@gmail.com | బుధవారం 04- డిసెంబర్- 2024

## మెగాస్టార్ చిరంజీవి, శ్రీకాంత్ ఓదెల, నాని అనానిమస్ ప్రొడక్షన్స్ ప్రెజెంట్స్, సుధాకర్ చెరుకూరి, SLV సినిమాస్ ఫిల్మ్ ఇంటెన్స్ పోస్టర్ ద్వారా అనౌన్స్ మెంట్



మెగాస్టార్ చిరంజీవి తన తదుపరి ప్రాజెక్ట్‌ను ప్రతిభావంతుడైన దర్శకుడు శ్రీకాంత్ ఒదెలతో చేస్తున్నారు. దసరాతో బ్లాక్‌బస్టర్ అందించిన శ్రీకాంత్, ఇప్పుడు చిరంజీవి తో తన అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను చేపట్టారు. ఈ చిత్రాన్ని నేచురల్ స్టార్ నాని సమర్పణలో ఎస్ఎల్‌వి సినిమాస్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. అఫీషియల్ పోస్టర్‌లో He finds his peace in violence అనే కోట్, చిరంజీవి ఫెరోషియస్ క్యారెక్టర్‌ను హైలైట్ చేస్తోంది. ఎరుపు రంగు థీమ్ కథ వైలెన్స్‌ను సూచిస్తుంది. ఇది చిరంజీవి కెరీర్‌లో మోస్ట్ వైలెంట్ మూవీగా ఉంటుందని అంచనా. ఈ చిత్రం శ్రీకాంత్ ఒదెల-నాని కాంబోలో రూపొందుతున్న ది ప్యారడైజ్ పూర్తైన తర్వాత సెట్స్ పైకి వెళ్లనుంది. మరిన్ని వివరాలు త్వరలో వెల్లడించనున్నారు.

## 'సంక్రాంతికి వస్తున్నాం'
## ఫస్ట్ సింగిల్ గోదారి గట్టు రిలీజ్



విక్టరీ వెంకటేష్, అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో రూపొందిన సంక్రాంతికి వస్తున్నాం జనవరి 14న విడుదల కానుంది. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మించిన ఈ హ్యాట్రిక్ ప్రాజెక్ట్ ఫస్ట్ సింగిల్ గోదారి గట్టుకు భారీ స్పందన లభించింది. జానపద మెలోడీ టచ్‌తో భాస్కరభట్ల రాసిన పాటలో వెంకటేష్-ఐశ్వర్య రాజేష్ కెమిస్ట్రీ ఆకట్టుకుంటుంది. ఈ క్రైమ్ ట్రైయాంగిల్ కథలో మీనాక్షి చౌదరి మరో హీరోయిన్‌గా నటించారు. భీమ్స్ సంగీతం, సమీర్ రెడ్డి సినిమాటోగ్రఫీ ఈ చిత్రానికి అదనపు ఆకర్షణగా నిలుస్తాయి.

## హనుమాన్ మాలతో
## వరుణ్ తేజ్

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హనుమాన్ మాల ధారణ చేసి, తెలంగాణలోని కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయంను సందర్శించారు. ఈ యాత్రలో భగవంతుని ఆశీర్వాదం తీసుకుంటూ ఆయన భక్తి, ఆధ్యాత్మికత పట్ల ఉన్న గౌరవాన్ని చాటిచెప్పారు. సంప్రదాయ వేషధారణలో వరుణ్ తేజ్ వినయంతో ఆకట్టుకున్నారు. ఆత్మపరిశీలనకు, ఆధ్యాత్మికతకు సమయం కేటాయించిన ఆయన ఈ దీక్ష ద్వారా శాంతి, ప్రేరణ పొందాలని ఆశిస్తున్నారు. ఈ యాత్ర ఆయనకు స్ఫూర్తినిచ్చే అవకాశం కల్పించింది. వరుణ్ తేజ్ తన తదుపరి చిత్రాన్ని మెర్లపాక గాంధీతో చేయబోతున్నారు. యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ సంయుక్తంగా నిర్మించనున్న ఈ చిత్రం 2025 మార్చి నుంచి షూటింగ్ ప్రారంభించనుంది.





## శనయా కపూర్ ఫ్యాషన్

## 'వెల్‌కమ్ టు ఆగ్రా'
## బాలీవుడ్ సినిమా ప్రారంభం...

అలీ కెరీర్‌లో 1250కిపైగా సినిమాల్లో నటించి, 52 చిత్రాలకు హీరోగా చేశారు. ఇప్పుడాయన 'వెల్‌కమ్ టు ఆగ్రా' సినిమాలో ప్రధాన పాత్రలో కనిపించనున్నారు. మ్యాడ్ ఫిలిమ్స్ ఎంటర్‌టైన్‌మెంట్‌పై ఆశిష్ కుమార్ దూబే దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా ముహూర్తం ముంబైలో జరిగింది. ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఆగ్రా కేంద్రంగా నడిచే ప్రేమకథగా ఈ చిత్రం రూపొందుతోంది. ఈ సినిమాలో ప్రధాన పాత్రను ఇచ్చిన



దర్శక-నిర్మాతలకు అలీ కృతజ్ఞతలు తెలిపారు. సల్మాన్‌ఖాన్ వంటి స్టార్ హీరోల పక్కన క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా నటించిన అనుభవాన్ని గుర్తుచేసుకుంటూ, ఫుల్ లెంగ్త్ పాత్ర చేయడం ప్రత్యేకమైన అనుభవమన్నారు. ఈ చిత్రంలో అనుషమాన్ ఝా, సారా అంజలి, ఆకాశ్ ధబాడే, రౌనక్ ఖాన్ తదితరులు నటిస్తున్నారు. చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడికానున్నాయి.